జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 16 సంచిక 145 విశాఖపట్నం ఆదివారం 21 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00




వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సీఎం జగన్ తన రాజకీయ వ్యూహం మార్చారు. పలు సర్వేల ఫలితాలు పరిశీలించిన మీదట.. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు చేపట్టారు. దీనిపై వ్యతిరేకత ఎదురైనా సరే.. తన ధోరణిలో మార్పు ఉండదని స్పష్టం చేస్తున్నారు. తెలంగాణలో సిట్టింగులకే చాన్స్ ఇచ్చి.. అక్కడ బీఆర్ఎస్ పార్టీ బోల్తా కొట్టిన విషయం కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తోంది. అందుకనే కానిస్టెన్సీల్లో వ్యతిరేకత ఉన్న వారిని తొలగించి, కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తున్నారు.

# ఇదే ఫైనల్!

## నా మాటే శాసనం

- వైసీపీ అధినేత జగన్ తీరు అంతే
- గెలుపు గుర్రాలకే అవకాశాలు
- వైఎస్సార్ కాంగ్రెస్‌లో తెలంగాణ షాక్
- మార్పులు, చేర్పుల వ్యూహం అందుకే
- 10 ఎంపీ స్థానాలు, 58 అసెంబ్లీ స్థానాల్లో కొత్త ఇన్‌చార్జిలు
- మరో 12 ఎంపీ సీట్లు.. ఆరు అసెంబ్లీలకూ కొత్త వారే
- మార్పు తప్పనిసరి.. ముందే అధినేత జగన్ హెచ్చరిక
- అయినా పట్టించుకోని సిట్టింగులు
- నాలుగో జాబితాలో రిజర్వు సీట్లకు కొర్రీలు
- విమర్శనాస్త్రాలతో ప్రతిపక్షాల సంబురం

విజయవాడ ప్రతినిది : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ.. దాదాపు పూర్తి స్థాయి సిట్టింగులతోనే ఎన్నికల బరిలోకి దూకి అడ్డంగా ప్రతిపక్ష పార్టీ చేతిలో ఓడిపోయి అధికారాన్ని కోల్పోయింది. తెలంగాణ ఎన్నికలు అలా ముగిశాయో లేదో? ఏపీలో ప్రతిపక్ష పార్టీలు గంతులేశాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు బాగా పని చేసిందని, రైతు బంధు, ఉచిత కరెంటు.. ఇతర సంక్షేమ పథకాలు పని చేయలేదని, అలాగే ఊరింతలకూ జనం ఊగిపోలేదని ప్రతిపక్షాలు తెగ సంబర పడిపోయాయి. ఇక ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రజలు మార్పు కోరుతున్నారని గ్రహించారు. తన వ్యూహాన్ని మార్చారు. సిట్టింగ్లో పనికి రానోళ్లనూ మర్యాదగా సాగనంపారు. మాట వినని సిట్టింగులకు ఎంపీ సీట్ల పోగ పెట్టారు. వరుసగా జాబితాల మీద జాబితాలను విడుదల చేస్తున్నారు. ఆయా పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో కొత్త ఇన్ చార్జీలను నియమిస్తున్నారు. తాజాగా వైసీపీ అధిష్టానం విడుదల చేసిన నాలుగో జాబితాను పరిశీలిస్తే..ఒక ఎంపీ, 8 అసెంబ్లీ సెగ్మెంట్లల్లో కొత్త నాయకులు కనిపించారు. అంటే.. ఒక ఎమ్మెల్యేను ఎంపీ స్థానానికి, ఎంపీని ఎమ్మెల్యే స్థానానికి బదిలీ చేయగా.. ఇద్దరు ఎమ్మెల్యేలను పక్కపక్క నియోజకవర్గాలకు మ్యూచ్‌వల్ ట్రాన్స్ ఫర్ చేశారు. ఐదు అసెంబ్లీ స్థానాల్లో సిట్టింగ్లను ఊస్టింగ్ చేశారు. అంటే సింగనమల, నందికొట్కూరు, మడకశిర, తిరువూరు, కనిగిరిలో కొత్త నేతలు వచ్చారు. ఇక్కడ సిట్టింగ్ లకు అవకాశం దక్కలేదు. కొవ్వూరు, గోపాలపురం సిట్టింగ్‌లను తారుమారు చేశారు. చిత్తూరు ఎంపీని – జీడీ నెల్లూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా, జీడీ నెల్లూరు ఎమ్మెల్యేని – చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా ప్రమోషన్ ఇచ్చారు.

# 75 ఏళ్లలో బీసీ, ఎస్ సి, ఎస్ టి, మైనార్టీలకు ఏ ప్రభుత్వం న్యాయం చేయలేదు

### ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా ఇప్పటి వరకు బీసీలు ఎస్సీ, ఎస్టీలు మరియు మైనార్టీలు అడిగింది ఎప్పుడైనా ,ఏ ప్రభుత్వ అయినా ఇచ్చారా అని అన్ని పార్టీలను ప్రశ్నించారు ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు హర్షం వ్యక్తం చేసిన ఆయన విగ్రహాలు ఆవిష్కరించడం తప్పించి ఈ 75 సంవత్సరాల లో ఎస్ సి, ఎస్ టి లకు బడ్జెట్ లో కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు ఇరవై వేల కోట్ల రూపాయల నుంచి విగ్రహానికి అయిన ఖర్చు అన్నీ కలుపుకుని వెయ్యి కోట్లు మిగతా 19 వేల కోట్లను ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు.ఏ ప్రభుత్వం అయినా బీసీ, ఎస్ సి, ఎస్ టి, మైనార్టీలకు ఏమేం చేశారో తెలపాలని, లేదంటే ఏం ముఖం పెట్టుకుని వారి వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతారో చెప్పాలని అన్ని పార్టీలను డిమాండ్ చేశారు.

# బందరు లడ్డూ ఎవరికో!?

### అన్ని పార్టీల్లోనూ ఎంపీ అభ్యర్థిపై వీడని మిస్టరీ




మచిలీపట్నం: రాజకీయం అంటే ఇంతే. ఇదో కుర్చీలాట. ఈ క్షణం ఇక్కడ కనిపించిన నాయకుడు మరో క్షణంలో ఎక్కడ ప్రత్యక్షమవుతాడో?. జాతకం రత్న మిడతం భొట్లకే తెలీదు. కుయ్యో కొర్రు కొండ దొరకే ఎరుక దొరకదు. ఇలాంటి మహోత్తర సన్నివేశాలు రాజకీయాల్లోనే సాధ్యం. ఇప్పటివరకూ ఒక పార్టీలో ఉన్న నాయకుడు మంత్రో, శాసనసభ్యుడో? ఎవరో ఒకరు తమ అధినాయకుడిని కీర్తిస్తూ తమ పార్టీలో ఇంత గొప్ప నాయకుడు మరొకరు లేరని, ఈ రాష్టాన్నిసుభిక్షంగా..అవినీతిలేని దిశగా తీర్చిదిద్దేది మా అధినేతేనని స్తుతించిన వారే, మరుక్షణం వేరే పార్టీలో చేరి అప్పటివరకూ పొగిడిన అధినేతపై ఇష్టమొచ్చినట్లు తిట్ల దండకం అందుకోవటం సర్వసాధారణంగా మారింది.

**జనసేన గూటిలో బాలశౌరి..**

ఇక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని రాజకీయపార్టీల అధినేతలు అభ్యర్థుల ఎంపికలో లాభ, నష్టాల భేరీజుతో ముందుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నం పార్లమెంటుకు ఆయా పార్టీల తరుపున పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపిక మరీ సంక్లిష్టంగా మారింది.ప్రస్తుతం మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్ళిపోయారు. జనసేనలో చేరబోతున్నారని తెలుస్తోంది. బాలశౌరి నిర్ణయం ఎలా ఉన్నా, వైసీపీ అధిష్టానానికి ఇది ఒక ఉదంతం కాదు.. ఇలాంటి సన్నివేశాలు రోజు రోజుకూ తెరమీదకు వస్తున్నాయి. ఇప్పుడు తెలుగుదేశం, జనసేనలో ఇదే సన్నివేశాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ఈ స్థితిలో మచిలీపట్నం పార్లమెంటు స్థానంలో ఏ పార్టీ తరుపున ఎవరు పోటీ చేస్తారో కూడా ఊహక్కూడా అందడం లేదు. పలు నియోజకవర్గాల్లో కూడా ఇవే పరిస్థితులు చోటు చేసుకున్నాయి.


# ఇరాన్ నేతల లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడి : ఐదుగురు మృతి



బీరూట్ : గత కొన్నినెలలుగా ఇజ్రాయెల్ గాజాపై దాడుల్ని కొనసాగిస్తూనే ఉంది. ఈ దాడుల్లో వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందిన సంగతి తెలిసిందే. తాజాగా సిరియాపై కూడా ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. సిరియా రాజధాని డమాస్కస్‌లో నాలుగు అంతస్తుల భవనంలో ఇరాన్ – అలీన నాయకులు శనివారం సమావేశం కానున్నారు. దీంతో ఇరాన్ నేతల్ని లక్ష్యంగా చేసుకుని నాలుగు అంతస్తుల భవనంపై ఇజ్రాయెల్ క్షిపణి దాడికి పాల్పడింది. దీంతో ఆ భవనం ధ్వంసమైంది. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు అని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది. ఇరాన్ యొక్క ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్ (ఐఆర్‌జిసి), ఇరాన్ అనుకూల పాలస్తీనా వర్గాలకు సిరియా హైసెక్యూరిటీ జోన్ హోమ్‌గా ఉంది. అందుకే ఇరాన్ సీనియర్ నేతల్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు అబ్జర్వేటరీ డైరెక్టర్ రామి అబ్దెల్ రెహ్మాన్ అన్నారు. శనివారం ఉదయం ఈ ఘటన జరిగిన వెంటనే ఆకాశమంతా పొగ కమ్ముకుందని సిరియన్ స్టేట్ మీడియా నివేదించింది. ఇజ్రాయెల్ మజ్జే పరిసరాల్లోని నివాస భవనాన్ని లక్ష్యం చేసుకుని మరో దాడి జరిగిందని అధికారిక సనా వార్తా సంస్థ తెలిపింది. అయితే ఈ ఘటనలో ప్రాణ నష్టం జరిగిందా లేదా అనే విషయాలను సనా సంస్థ వెల్లడించలేదు.

# గిరిజనుల 16 పథకాలు ఎందుకు రద్దు చేశారు..?

### జగన్ ను నిలదీసిన చంద్రబాబు



విశాఖపట్నం, జనవరి 20: తమ ప్రభుత్వం అరకు కాఫీని పరిచయం చేస్తే.. వైసీపీ ప్రభుత్వం వచ్చి గంజాయిని పరిచయం చేసిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో నేడు జరిగిన టీడీపీ 'రా కదలిరా' బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తనుకు బాగా ఇష్టమైన ప్రాంతం అరకు అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రకృతి రమణీయతకు, ప్రశాంతతకు నిలయం అరకు అని, ఇక్కడ పండించే పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. 'అరకు కాఫీ' పేరును తానే పెట్టానని అన్నారు. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేశామన్నారు. టీడీపీ కాఫీని పరిచయం చేస్తే.. వైసీపీ గంజాయిని పరిచయం చేసిందని ఫైర్ అయ్యారు.ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఒక్క మంచిపని అయినా చేశారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. బటన్ నొక్కడం తప్ప గిరిజనులకు చేసిందేమీ లేదని విమర్శించారు. "గిరిజన ప్రాంతంలో ఎక్కడైనా రహదారి వేశారా? సకాలంలో వైద్యం అందకపోవడంతో చిట్టంపాడుకు చెందిన గర్భిణి చనిపోయారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకుపోవాలంటే అంబులెన్స్ పంపలేదు. స్కూటర్‌పై ఎక్కించుకొని ఇంటికి తీసుకుపోవాల్సిన పరిస్థితి. ఆయన నొక్కే బటన్ ఒకటి.. బొక్కే బటన్ ఒకటి. జగన్ దోచేది ఎక్కువ.. జనాలకు ఇచ్చేది తక్కువ. విద్యుత్ ఛార్జీలు ఐదు రెట్లు పెంచేశారు" అని చంద్రబాబు విమర్శించారు.

**నమ్మించి మోసం చేశారు..**

నమ్మించి మోసం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. అడ్డగోలుగా ధరలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. గిరిజనుల కోసం తాము 16 పథకాలు ప్రత్యేకంగా పెట్టామని.. ఐదేళ్ల పాలనలో 16 గిరిజన పథకాలను రద్దు చేసిన వ్యక్తి జగన్ అని ఫైర్ అయ్యారు చంద్రబాబు. ఈ 16 పథకాలను ఎందుకు రద్దు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు చంద్రబాబు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS / SNEHA CLUB – PAY BACK TO SOCIETY

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS – SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## దుర్గమ్మను దర్శించుకున్న రవాణా శాఖ మంత్రి.పినిపే విశ్వరూప్ దంపతులు




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్ర. రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ దంపతులు శ్రీ అమ్మవారి దర్శనార్థము ఆలయమునకు విచ్చేయగా ఆలయకార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీఅమ్మవారి దర్శనము కల్పించారు.అనంతరం వీరికి వేదపండితులువేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

## వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా,జడ్పీ చైర్మన్ ఆకేపాటి



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : 22 కోట్ల రూపాయల నా బార్డు నిధులతో వంద పడకల ఆసుపత్రిగా ఆధునీకరించిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ,జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని 22 కోట్ల రూపాయల తో ప్రత్యేక భవనాలు నిర్మించి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల ఎక్విప్మెంట్లను మంజూరు చేయించి ఆసుపత్రిని తీర్చిదిద్దామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఏరియా ఆసుపత్రులన్నింటినీ పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని వారు తెలిపారు.కావున రాజంపేట ప్రాంతంలోని ప్రజలందరూ రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి సౌకర్యాలను చక్కగా సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని పిలుపునిచ్చారు. గతములో అధికారంలో ఉన్న తెలుగు దేశం ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధిని విస్మరించిందని దుయ్యపట్టారు.కావున ఈ విషయాని రాజంపేట ప్రజలందరు దృష్టిలో ఉంచుకొని వచ్చె ఎన్నికలో మల్లి వై సిపి పార్టీ ప్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి ని చేస్తే రాజంపేటనుమరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు 45 రోజుల స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు



ప్రజాపాలన ప్రతినిధి : వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కోర్సులు ఇవ్వడం జరుగుతుందని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. ఈ కోర్సుల్లో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్సులను. అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇవ్వడా జరుగుతుందన్నారు. ఈ కోర్సులు 45 రోజులు శిక్షణ అనంతరం కోర్సు సంబంధించిన సర్టిఫికెట్స్ ను వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని.డా, సురభి తెలిపారు. ఆసక్తిగల మహిళలు. తమ యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ 2 ఫొటోస్, స్టడీ సర్టిఫికేట్ ల తో 8977748838, నెంబర్ ను సంప్రదించగలరు అని తెలిపారు. అనుభవజ్ఞులైన శిక్షకులనుండి దరఖాస్తులు కోరుతున్నట సురభి శ్రీధర్ తెలిపారు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్, మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణ కోర్సులు ఇవ్వడానికి అనుభవజ్ఞులైన శిక్షకు నుండి దరఖాస్తులు కోరుచున్నాం అని. ఆసక్తిగల శిక్షకులు తమ యొక్క ఆధార్ కా జిరాక్స్, 2 ఫొటోస్, స్టడీ సర్టిఫికేట్ జిరాక్స్, శిక్షణకు సంబంధించిన సర్టిఫికెట్, శిక్షకులు ఏదైనా సంస్థల శిక్షణ ఇచ్చినట్లయితే ఆ సంస్థకు సంబంధించిన సర్టిఫికెట్స్ లను 8977748838 నెంబర్ కు వాట్సప్ చేయలని.. కోర్సులో శిక్షణ ఇచ్చి న శిక్షకులకు తమ సంస్థ ద్వారా గౌరవ వేతనం తో పాటు. శిక్షణకు ఇచ్చిన సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని.డా, సురభి శ్రీధర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్ ను సంపాదించగలరని తెలిపారు.

## అన్ని స్థానాలకు పోటీ చేయడానికి వెనకాడం

### పొలిటికల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా



విజయవాడ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు 25 లోక్ సభ స్థానాలు, పొలిటికల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోటీ చేయడానికి కూడా వెనుకాడం అని జాతీయ అధ్యక్షులు తాడివాక రమేష్ నాయుడు తెలిపారు. ఈరోజు గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీలకు ప్రత్యామ్నాయంగా జనాభా ప్రాతిపదికన రాజ్యాధికార సాధన కోసం ఉద్యమిస్తుందని తెలిపారు.ప్ర%శీ%ట్ జాతీయ సలహాదారు కన్వీనర్ రాజ్యాధికార పార్టీ జాతీయ అధ్యక్షులు నారగోని మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని ఏకదాటిగా రెండు అగ్రకుల ఆదిపత్య పార్టీలు పరిపాలిస్తున్నాయని 85% గా ఉన్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ కాపు వర్గాలు రాజకీయ బానిసలుగా మార్చి వేయబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాపు సంఘం గిద్ద శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు పెద్దన్న పాత్ర పోషించాలి. జేఎస్పీ పార్టీకి ప్రాధాన్యం ఇవ్వకపోతే మేము ప్రత్యామ్నాయ రాజకీయ ఫ్రంట్ తో కాపునాడు పనిచేస్తుందని వ్యాక్యానించారు.ఈ సమావేశంలో కాట్రగడ్డ సత్యవతి వీరంకి అయిన్నబాబు ,జై భారత్ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కాట్రగడ్డ సత్యవతి ,మాజీ మేయర్ తాడి శకుంతల ,కాపునాడు మహిళా కన్వీనర్ శోభారాణి ,తారక రామ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాపాడాలి



బాపట్ల జిల్లా ప్రజపాలన నిజాంపట్నం జనవరి 20 :రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలో డాక్టర్ అంబేద్కర్ పొందుపరచిన కార్మిక హక్కులను కాపాడాలని అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని మండల కేంద్రమైన నిజాంపట్నం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు ఏర్పాటు చేసిన శిబిరంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు నాయకులు శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో అంగన్వాడీలు 40రోజుల నుండి సమస్యలపై సమ్మె చేస్తున్నప్పటికీ ఇంతవరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమస్యలను పరిష్కరించే దిశగా వ్యవహరించటం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సీనియర్ నాయకులు రాజేశ్వరి, నాగదేవత, గాయత్రి, శ్రీలత, ధనలక్ష్మి, ఉషారాణి,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ల్యాడ్స్ నిధులతో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన కేసినేని నాని



కంచికచర్లజనవరి20 (ప్రజాపాలన ప్రతినిధి):విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని కి ఘన స్వా గతం పలికిన నందిగామ నియోజకవర్గంలోని వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు శనివారం ఉదయం కంచికచర్ల మండలం పరిటాల న మీపంలోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితో కరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర భా రీ జన సందోహంతో బైక్ కారుల ర్యాలీ ఘనంగా ని ర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరి యు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని గారిని వేమ సురేష్ అను చ రుల గళంతో కలిసి ఘనంగా స్వాగతం పలుకు తూ కేశినేని నాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రావడం ఎం తో సంతోషంగా ఉందని నియోజకవర్గం లోని వైసీపీ పార్టీ శ్రేణులు మీ రాకతో ప్రత్యక్ష పార్టీలోని వైయస్సా ర్ పార్టీలోకి ఓటరు శాతం మరింతగా పెరిగి మన నం దిగామ నియోజకవర్గం రాబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజార్టీతో శాసనసభ్యులుగా గెలవాలని మనస్పూ ర్తిగా కోరుకుంటున్నామని ఈసందర్భంగాఅన్నారు.ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండలం నుంచి అన్ని గ్రా మాల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు భారీ ఎ త్తున అభిమానులు పాల్గొని ఘన స్వాగతం పలికా రు.

## టిడిపిని వీడి వైసీపీలోకి చేరిక పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 20 ప్రజాపాలన ప్రతినిధి:మండ ల పరిధిలోనిఅనుమంచిపల్లి గ్రామానికి చెందిన రాం పొంగు గోపి, పుల్లారావు, మాగి వెంకీ, కాంపాటి గోపి ప్రతిపక్ష టీడీపీని వీడి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉ దయభాను సమక్షంలో పార్టీలోకి చేరడం జరిగింది అనంతరం ఉదయభాను పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది.

## చింతలపూడి ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేయాలి

### ఈనెల 30న సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన



నూజివీడు, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి: చింతలపూడి ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని నూజివీడు రైతుసంఘం తీర్మానించింది. శనివారం నూజివీడు నియోజకవర్గ రైతు సంఘం కార్యవర్గ సమావేశం ఏలూరు జిల్లా రైతుసంఘం అధ్యక్షులు రాయంకుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతుసంఘం సీనియర్ నాయకులు కొమ్మన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను ప్రస్తుత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పూర్తయితే మెట్ట ప్రాంతమైన నూజివీడు ప్రాంతంలో లక్ష లేకరాలలో సాగునీటి అవసరాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉ ఒదన్నారు. నిరసన కార్యక్రమాన్ని జయవంతం చేసేందుకు రైతులను కదిరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రైతు నాయకులు చలసాని వెంకట రామారావు, మదుపల్లి నాగేంద్రరావు, కూచిపూడి నాగేశ్వరరావు, సిపిఐ నియోజకవర్గ పట్టణ, కార్యదర్శులు బత్తుల వెంకటేశ్వరరావు, చాట్ల పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏటిపిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమన్వయకర్తగా కలిదిండి విశ్వనాథ రాజు




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :మన పార్టీ ఆవిర్భావ సభలో మీరు చూపించిన ఆసక్తి మరియు అందించిన సహకారానికి అభినందనలు తెలియచేస్తూ మిమ్మల్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమన్వయకర్తగా కలిదిండి విశ్వనాథరాజుని నియమిస్తున్నట్లు ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్య రావు తెలియజేశారు. వీరు జనాభా పాత్రిపదికన సమన్వయం పాటిస్తూ పార్లమెంట్ / అసెంబ్లీ వారిగా పోటీ చేయదగ్గ సమర్థులైన అభ్యర్థులను ప్రతిపాదించి రానున్న అసెంబ్లీ ఎలక్షన్ లో పార్టీ విజయానికి దోహదపడాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కటికల భాగ్య రావు కోరారు.

## ఏపీపి హెచ్ సి డి ఎ కమిటీ ఎన్నికలు

పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక ఈనెల 21 ఆదివారం బందరు రోడ్డులోని సదరన్ స్పేస్ హోటల్ నందు ఉదయం 11 గంటలకు జరగనున్నదని ఏ డి హెచ్ ఓ సి. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి. రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సంఘ సభ్యులు మరియు ఏపిపిహెచ్ సిడిఏ మెంబర్స్ పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల అధికారి డాక్టర్ శ్రావణ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరగనున్నదని ఆయన తెలిపారు.

## శిధిలమైన దేవాలయాల పునరుద్ధణకు కృషి కంబాల శ్రీనివాస్



గోకవరం ప్రజా పాలన జనవరి 20: శిథిలమైన దేవాలయాల పునరుద్ధరణకు అన్ని విధాల కృషి చేస్తామని హిందూ ధార్మికవేత కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఎక్కడైనా నూతన దేవాలయాలు నిర్మించుకునేటప్పుడు స్థానికులు కావలసిన ఆర్థిక సాయం కూడా అందజేస్తామని తెలిపారు. మండలంలో శిథిల వస్తకు చేరిన దేవాలయాల మరమత్తులు చేపట్టి వాటికి నూతన శోభ తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈనెల 22వ తారీఖున ఐయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభం కానున్నందున దానికి మద్దతుగా గోకవరంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఆ రోజు ఉదయం బైకు ర్యాలీ శోభాయాత్ర మరియు పూజలు అభిషేకాలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భక్తులందరూ 22 తారీకున జరిగే ఈ కార్యక్రమంలో అన్నిటిలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ భక్తులకి విజ్ఞప్తి చేశారు.

## హెడ్ వాటర్ వర్క్స్ లో నీటి నమూనాల సేకరణ



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: మున్సిపల్ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు సూచనలతో గుంటూరు రీజనల్ ల్యాబొరేటరీ సీనియర్ వాటర్ అనలిస్ట్ ఆధ్వర్యంలో స్పెషల్ టీం నేడు విజయవాడ హెడ్ వాటర్ వర్క్స్ లో నీటి నమూనాలు సేకరించడం జరిగింది. రా వాటర్, క్లారి ఫ్లయ్యర్, ఫిల్టర్ బెడ్స్, క్లియర్ వాటర్ సంపు లలో నీటి నమూనాలు సేకరించడం జరిగింది. సూక్ష్మజీవుల మరియు రసాయనిక పరీక్షల కొరకు నీటి నమూనాలను ప్రాంతీయ ప్రయోగశాల గుంటూరు కు తరలించినట్లు సీనియర్ వాటర్ అనలిస్ట్ వినుకొండ రాజారావు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ప్రయోగశాల శాంపిల్ టేకర్స్ శివకుమార్,సత్యనారాయణ, టెక్నీషియన్ భాస్కరరావు,ఎఇ బసివిరెడ్డి, టెక్నీషియన్ ప్రదీప్, మరియు హెడ్ వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**ఆదివారం 21, జనవరి 2024**

# కార్మిక, కర్షక మైత్రి నిర్మాత లెనిన్

కార్మిక కర్షక మైత్రి అనే మౌలిక సూత్రంపై ఆధారపడే లెనిన్, బోల్షివిక్ పార్టీ అనేక విధానపరమైన నిర్ణయాలను అక్టోబరు విప్లవం జయప్రదం కాకముందు, తర్వాత కూడా తీసుకున్నారు. రష్యన్ విప్లవం ప్రధాన నినాదం 'శాంతి, భూమి, తిండి' ఈ ఐక్యతనే ప్రతిఫలిస్తోంది. "కార్మికుల, రైతుల, సైనికుల ప్రతినిధులు ఎన్నికైన సోవియట్‌లలో ఒకరికొకరు దగ్గరయ్యారు. రైతాంగంపై తమ నాయకత్వ స్థానాన్ని నిలుపుకోగలిగిన స్థాయిలో కార్మిక వర్గం ఉండాలి. ఆర్థిక వ్యవస్థలో అనవసర దుబారా ఖర్చుల్ని తొలగించడం ద్వారా అది రైతాంగ విశ్వాసాన్ని పొందగలిగి వుండాలి. ఆ విధమైన సామాజిక సంబంధాలు ఆర్థిక వ్యవస్థలో ఉండాలి". కార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంతవేత్తల్లో లెనిన్ మార్క్స్‌కు సరిసమానమైన వ్యక్తి అని వర్గచైతన్యంపైనా, చరిత్ర పైనా అధ్యయనం చేసిన రచయిత, హంగేరికి చెందిన మార్క్సిస్టు జార్జి లూకాక్స్ అంటాడు. ఏ లెనిన్ శత వర్ధంతిని నేడు మనం జరుపుకుంటున్నామో అది సిద్ధాంతం, ఆచరణల, అలాగే ఉద్యమాలు, నిర్మాణం యొక్క ప్రత్యేక కలయిక. మొట్టమొదటి సోషలిస్టు విప్లవానికి నాయకత్వం వహించడం ఆయన సాధించిన అతి పెద్ద విజయం. అన్ని ప్రతికూల పరిస్థితుల్లో దాన్ని కాపాడుకోవడానికి అవసరమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయడం ఆయన ప్రత్యేకత. మార్క్సిజానికి ఆయన చేసిన ప్రభావవంతమైన సైద్ధాంతిక సహకారాల్లో ఒక ముఖ్యమైనది సోషలిస్టు విప్లవానికి కార్మిక కర్షక మైత్రికి సంబంధించినది. విషయాన్ని ఆయన సైద్ధాంతికంగా ప్రతిపాదించడమే కాదు, రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవంలో దాన్ని ఆచరణలో పెట్టాడు. సోషలిస్టు వ్యవస్థ నిర్మాణంలో దాన్ని అంతర్భాగమే చేశాడు. మార్క్స్, ఏంగెల్స్ తమ రచనల్లో నాటి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలకు చెందిన కార్మిక వర్గం పైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజంలోకి పరివర్తన జరిగే క్రమంలో కార్మిక వర్గం అందుకు అవసరమైన నాయకత్వాన్ని అందించగలదని వారిరువురూ పేర్కొన్నారు. ఏమైనా రైతాంగంలోని వివిధ తరగతులు ఆ విప్లవంలో పోషించే సానుకూల, ప్రతికూల అంశాలను కూడా వారు పరిగణనలోని తీసుకున్నారు. 1871లో జరిగిన వీరోచిత ప్యారిస్ కమ్యూన్‌ను ఓడించడంలో రైతాంగం ఫ్రెంచ్ బూర్జువా వర్గానికి ఏ విధంగా సహకరించిందో ఆయన పరిగణనలోకి తీసుకున్నాడు. పెట్టుబడిదారుల ఆస్తులతో పాటు రైతాంగం ఆస్తులపై కూడా కార్మిక వర్గం దాడి చేస్తుందన్న భయం రైతాంగం పెట్టుబడిదారులకు సాయపడేలా చేసింది. ఏమైనా, మార్క్స్ ఏంగెల్స్‌లకు రైతాంగ శక్తిపై అవగాహన ఉంది. ఏప్రిల్ 16, 1856లో మార్క్స్ ఏంగెల్స్‌కి రాసిన లేఖలో కార్మికవర్గ విప్లవానికి రైతాంగం కలిస్తే అద్భుతాలు జరుగుతాయన్నాడు. ఈ విషయాన్ని లెనిన్ సీరియస్‌గా తీసుకున్నాడు. 'మన విప్లవం' పేరున ఆయన జీవిత చరమాంకంలో (1923, మే 30న) ప్రావ్దా ప్రచురించిన వ్యాసంలో ఈ విషయాన్ని నొక్కి వక్కాణించాయి. 26 ఏళ్ల పిన్న వయసులో "రష్యాలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి" అనే గ్రంథం 1896లో లెనిన్ రాశాడు. దాన్లో కార్మికవర్గ, రైతాంగ విప్లవకర శక్తి గురించి రాశాడు. "కార్మికవర్గ పార్టీ, రైతాంగం" అనే వ్యాసం 1901లోనే ఆయన రాశాడు. "కార్మికవర్గ పోరాటాల విప్లవ లక్ష్యం కోట్లాది రైతాంగంలో విప్లవ చైతన్యాన్ని రేకెత్తించకుండా సాధ్యం కాదని పేర్కొన్నాడు. ఇది సాధ్యం కాదని ఏ ఒక్కరూ చెప్పకండి! మన కు తెలియకుండానే, మన ప్రమేయం లేకుండానే వేలాది పద్ధ తుల్లో ఇది జరిగిపోతూనే ఉంది. 1903లో "గ్రామీణ పేదల కోసం" అనే గ్రంథంలో ఈ ఆలోచనను మరింత విస్తృత పరిచాడు. ఇది ఇప్పటికీ తన ప్రాసంగితను నిలుపుకుంటూనే ఉంది. 1905లో జరిగిన మొదటి రష్యా విప్లవాన్ని జార్ ప్రభుత్వం రక్తపుటేరుల్లో ముంచేసినా, అది ఎన్నో విలువైన పాఠాలను అందించింది. అప్పుడే బోల్షివిక్ పార్టీ 'కార్మిక వర్గ, రైతాంగ విప్లవకర ప్రజాతంత్ర నియంతృత్వం' అని ఒక నినాదమిచ్చింది. ఇది మార్క్సిజాన్ని మరింత సంపద్వంతం చేసింది. నిర్దిష్ట పరిస్థితుల్ని నిర్దిష్టంగా విశ్లేషించడం ప్రాతిపదికన లెనిన్ ప్రతిపాదించిన సిద్ధాంతం ఈ విధంగా ఉంది. పెట్టుబడిదారీ విధానం మొదట ప్రారంభమైన దేశాలకీ, తర్వాత ఆలస్యంగా ప్రారంభమైన దేశాలకీ చాలా తేడా ఉంది. 1789లో ఫ్రెంచ్ బూర్జువా వర్గ నాయకత్వాన జరిగిన ఫ్రెంచ్ విప్లవం, భూస్వామ్య విధానాన్ని ధ్వంసం చేసి ఫ్యూడల్ ఎస్టేట్లను రైతాంగానికి పంచి పెట్టింది. ఇది పెట్టుబడిదారీ విధాన ప్రారంభ దశలోని పరిణామం. రష్యాలో గాని, ఇతర దేశాల్లో గాని, పెరుగుతున్న కార్మికవర్గ భయానికి పెట్టుబడిదారీ వర్గం పాతశక్తిని కోల్పోయి భూస్వాములతో రాజీపడనారంభించింది. ఇది రైతాంగ ప్రజాస్వామిక ఆకాంక్షలకు భిన్నంగా ఉండి, వారిలో అసంతృప్తిని రాజేస్తున్నది. భూస్వామ్య ఆస్తిపై దాడిచేస్తే అది ప్రతీఘాతమై యావత్ కష్టజీవుల్నీ ఏకంచేసి పెట్టుబడిదారుల ఆస్తిపై తిరగబడేలా చేస్తుందని బూర్జువాలు భయపడ్డారు. ఆ నిర్దిష్ట పరిస్థితిలో లెనిన్ కార్మికవర్గ నాయకత్వంలో కార్మిక–కార్షక ఐక్యతను ప్రతిపాదించాడు. ఇది ఫ్యూడల్ వ్యతిరేక ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేస్తుందని, అలానే పెట్టుబడిదారీ వ్యతిరేక పోరాటం నుంచి సోషలిస్టు విప్లవం వరకు పురోగమిస్తుందని ప్రతిపాదించాడు. 1905లో రాసిన తన ప్రఖ్యాత గ్రంథం 'ప్రజాతంత్ర విప్లవం'లో సోషల్ డెమోక్రసీ యొక్క రెండు ఎత్తుగడల్లో దాన్నే కింది విధంగా క్రోడీకరించాడు. "పెట్టుబడిదారీ వర్గ నిలకడలేమిని, కులీన వర్గాల ప్రతిఘటనను రైతాంగం బల ప్రయోగంతో కూలదోయాలంటే కార్మిక వర్గం ప్రజాతంత్ర విప్లవాన్ని పరిపూర్తి చేయవలసిందే. జనాభాలోని అర్ధ శ్రామికులను కలగలుపుకుని రైతాంగ, పెటీబూర్జువా వర్గ నిలకడ లేనితనాన్ని అడ్డుకుని బూర్జువా వర్గ ప్రతిఘటనను బలప్రయోగంతో కూలదోసి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేయాలంటే కార్మికవర్గం సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేయాల్సిందే. కార్మిక కర్షక మైత్రి అనే మౌలిక సూత్రంపై ఆధారపడే, లెనిన్, బోల్షివిక్ పార్టీ అనేక విధానపరమైన నిర్ణయాలను అక్టోబరు విప్లవం జయప్రదం కాకముందు, తర్వాత కూడా తీసుకున్నారు. రష్యన్ విప్లవం ప్రధాన నినాదం 'శాంతి, భూమి, తిండి' ఈ ఐక్యతనే ప్రతిఫలిస్తోంది. "కార్మికుల, రైతుల, సైనికుల ప్రతినిధులు ఎన్నికైన సోవియట్‌లలో ఒకరికొకరు దగ్గరయ్యారు. రైతాంగంపై తమ నాయకత్వ స్థానాన్ని నిలుపుకోగలిగిన స్థాయిలో కార్మిక వర్గం ఉండాలి. ఆర్థిక వ్యవస్థలో అనవసర దుబారా ఖర్చుల్ని తొలగించడం ద్వారా అది రైతాంగ విశ్వాసాన్ని పొందగలిగి వుండాలి. ఆ విధమైన సామాజిక సంబంధాలు ఆర్థిక వ్యవస్థలో ఉండాలి'.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# అంధ విశ్వాసాలను తూర్పారబట్టిన విశ్వమానవుడు యోగి వేమన

వేమన పద్యాలు వందల సంవత్సరాల వరకు గ్రంథస్తం కాకుండా కేవలం సామాన్యుల నోటనే నిలిచి ఉన్నాయి. భారతదేశం సందర్శించిన ఒక ఫ్రెంచి మిషనరీ జె ఎ దుబాయ్ 1806లో హిందువుల అలవాట్లు ఆచారాలు, పండుగలు అనే గ్రంథాన్ని ఫ్రెంచి భాషలో వ్రాశాడు. దీనిని 1887 లో హెన్రీ కె బ్యూకేంప్ ఆంగ్లలోకి అనువదించాడు. దీనిలో ఆత్మ పవిత్రతని చర్చించేటప్పుడు బురద ని తయారు చేసేది, శుభ్రపరచేది నీరు లాగా, తన సంకల్పమే పాపం చేయడానికి కారకము, సంకల్పం చేతనే పవిత్రంగా ఉండగలం అనే వేమన చెప్పిన పద్య అర్థాన్ని ఉటంకించారు. 1816 లో భారతదేశం వచ్చిన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ ఎన్నో వేమన పద్యాలను సేకరించాడు. దాదాపు 18 ఏళ్లు వేమన సాహిత్యం పై ధ్యాస పెట్టాడు. తాను వేమనను కనుగొన్నానని బ్రౌన్ దొర సాధికారికంగా ప్రకటించుకొన్నాడు. అతను వందల పద్యాలను సేకరించి వాటిని లాటిన్, ఆంగ్ల భాషలలోకి అనువదించాడు. విలియమ్ హొవర్డ్ కాంబెల్ (1910), జి.యు.పోప్, సి.ఇ.గోవర్ వంటి ఆంగ్ల సాహితీవేత్తలు వేమనను లోక కవిగా కీర్తించారు. తెలుగువారిలో వేమన కీర్తి అజరామరం చేయడానికి కృషి చేసినవారు కట్టమంచి రామలింగారెడ్డి. రాష్ట్రంలో పలుచోట్ల వేమన జయంతి ఉత్సవాలు నిర్వహించటానికి రెడ్డి కృషి చేశాడు. "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగు వాడు ఉండడు. వానకు తడవని వారు, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరని లోకోక్తి. వేమన చరిత్ర చాలా మంది పరిశోధకులు కృషి చేసిన అస్పష్టంగా ఉంది. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు వెలుగులోకి వచ్చాయి. పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి ప్రజలను మెప్పించిన కవి, వేమన . ఆటవెలది తో అద్భుతమైన కవిత్వము, అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులు ఇమిడ్చిన మహానుభావుడు, యోగి వేమన. బహుళ ప్రచారంలో ఉన్న కథనం ప్రకారం వేమన వివరాలు ఇలా ఉన్నాయి. వేమన కొండవీటి రెడ్డిరాజ వంశానికి చెందిన వారు అని, గండికోట దుర్గాధిపతులతో సంబంధం కలిగినవారని అంటారు. కానీ ఇది నిజం కాదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. కడప మండలంలోని ఒక చిన్న పల్లెలో మధ్య తరగతి కాపు కులసులకు జన్మించారని అంటున్నారు. ఆయన నందన నామ సంవత్సరము, ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజున జన్మించారు. ఆయన తన జన్మస్తలాన్ని తనే ఒక పద్యంలో వివరించారు. వేమన కాలం గురించీ, జీవితం గురించీ సి.పి. బ్రౌన్, తరువాత మరికొందరు అధ్యయనం చేశారు. వంగూరి సుబ్బారావు, వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రి, బండారు తమ్మయ్య, ఆరుద్ర, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, వేమూరి విశ్వనాధ శర్మ, కొమర్రాజు వేంకట లక్ష్మణరావు, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి, కట్టమంచి రామలిం గారెడ్డి వంటి పండితులు, పరిశోధకులు ఈ విషయంపై వివిధ అభిప్రాయాలు తెలిపారు. ఈ పరిశోధనల సారాంశం, వాటి గురించి కొంత ఖండన త్రిపురనేని



వెంకటేశ్వరరావు "వేమన పదహారేళ్ళ పరిశోధన"లో ఉన్నది. అతని కాలం గురించి ఏకాభిప్రాయం ఇప్పటివరకూ లభించలేదు. వివిధ పద్యాలలో ఉన్న పాఠాంతరాలు ఈ సమస్య మరింత జటిలం చేస్తన్నాయి. త్రిపురనేని వెంకటేశ్వరరావు అభిప్రాయం ప్రకారం వేమన జీవితం గురించి ఊహాచిత్రం ఇలా ఉంది. వేమన ఒక మోతుబరి రైతుబిడ్డ. ఊరికి పెదకా పులైనందున వారికి అన్ని భోగాలు ఉన్నాయి. చిన్నతనంలో తన సావాస గాండ్రు నాయకునిగా మెలిగారు. మూగచింతల పెదకాపునకు ఆ దేశపు రాజధాని కొండవీడులో కూడా ఒక ఇల్లు (విడిది) ఉన్నది. పదేండ్ల ప్రాయంలో వేమన చదువు కోసం నగరానికి వెళ్ళాడు. దిట్టలైన గురువు వద్ద చదువుకొన్నాడు. సంస్కృతం, గణితం నేర్చుకొన్నారు. పద్దులు వ్రాయగలరు. సాము, కసరత్తులలో ఆసక్తి కలిగియున్నారు. నీతిని తెలిసినవారు. రాగాలలో, వీణానాదంలోను నేర్పరి. సాహసికుడు. స్వచ్ఛందుడు. బుద్ధిమంతుడు. కలిమి, కుల ము కలిగినవాడు, సాహసి, కళాభిమాని, యువకుడు అయిన వేమన పట్టణంలో వేశ్యలింటికి పోవడానికి అలవాటు పడ్డారు (ఇది నాటి సామాజిక నీతికి విరుద్ధం కాదు). కాని అతని సొమ్ములన్నీ కరిగిపోగా అభాసుపాల య్యుంటారు. చివరకు ఎలాగో తంటాలు పడి, సమస్యను పరిష్కరించి అతనికి వివాహం చేశారు పెద్దలు. సంసారం బాధ్యతగా సాగించాడు కాని కాలంతో పాటు సమస్యలు పెరిగాయి. భార్యపట్ల ఆకర్షణ తగ్గింది. తరిగి పోయిన ఆస్తితో పెదకాపు కొడుకు ఊరిలో మనగలగడం కష్టం అయ్యింది. ఊరు విడచి జమీం దారునో, చిన్నపాటిరాజునో ఆశ్రయించి కొలువులో ఉద్యోగం చేసి ఉండవచ్చు. బహుశా పద్దులు, భూమి పన్నులు, తగవుల పరిష్కారం వంటిపనులు అతనికి అప్పగింపబడి ఉండవచ్చును. కాని అతను నిక్కచ్చిగా ధర్మాన్ని వచించడం ఇతర ఉద్యోగులకు, ఒకోమారు ప్రభువుకూ కూడా ఇబ్బంది కలిగించి ఉండవచ్చును. కొలువులో చాలీచాలని జీతం, గంపెడు సంసారం, మరోప్రక్క ఏవగింపు కలిగించే లోకం తీరు ఇవన్నీ కలిసి ఆ మేధావి, పండితుడు, స్వచ్ఛందుడు అయిన వేమనను తిరుగుబాటుదారుగా చేసి ఉండవచ్చును. అదే కాలంలో దేశంలో నెలకొన్న కరువులు, పాలకుల అక్రమాలు, ఈతిబాధలు అతని ఆలోచనలకు పదును పెట్టాయి. స్వకార్యాలకు, లోకోపకారానికి ఎలాగైనా స్వర్ణ విద్యను సాధించాలని దీక్ష పూనారు. దాని గురించి మరల మరల ప్రస్తావించారు. అతని ఎందరో యోగులను, గురువులను దర్శించారు. వారు చెప్పిన సాధనలు చేశారు. గురువుల మర్మాన్ని తెలుసుకొన్నారు. ప్రాపంచిక జీవితంలో ఎంత మోసం, కపటం, నాటకం, దంభం గ్రహించిన వేమన సన్యాసుల బ్రతుకులలో కూడా అవే లక్షణాలున్నాయని తెలుసుకొన్నారు. వారి మోసమును ఎలుగెత్తి ఖండించారు. వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. వేమన స్పృశించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించాడు పద్యాలన్నీ ఆటవెలది ఛందంలోనే చెప్పాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో, చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పాడు వేమన. సాధారణంగా మొదటి రెండు పాదాల్లో నీతిని ప్రతిపాదించి, మూడో పాదంలో దానికి తగిన సామ్యం చూపిస్తాడు. ఉదా:

అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు పలుకు చల్లగాను
కంచుమ్రోగినట్లు కనకంబుమ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

కులాన్నీ, అధికారాన్నీ, అహంకారాన్నీ, సంపన్నుల దౌష్ట్యాన్నీ నిరసిస్తూ ఊరూరా తిరిగి తత్వాలు చెప్పసాగారు. కొందరు వెర్రివాడని తరిమికొట్టారు. తనను తానే "వెర్రి వేమన్న" అని అభివర్ణించుకొన్నారు. వేదాంత సారాన్ని తన చిన్న పద్యాలలో పొందుపరచి ఊరూరా ప్రభోధించారు. ఆత్మ సంస్కారాన్ని, కుల సంస్కారాన్ని, ఆర్థిక సంస్కారాన్ని ప్రబోధించారు. గురువుల కపటత్వాన్ని నిరసించారు. జీవితంలో, తత్వంలో, దాని ఆచరణలో అంతగా సాధన చేసి బోధించినవారు అరుదు. ఆనాటి దురాచారాలను మూఢ నమ్మకాలను తూర్పారబట్టారు.

విప్రులెల్ల జేరి వెర్రి కూతలు కూసి
సతి పతులను గూర్చి సమ్మతమున
మును ముహూర్త ముంచ ముండెట్లు
మోసెరా ?
విశ్వదాభిరామ! వినురవేమ!

వేమన కవి కాదు ఎందుకంటే అతను ప్రభందాలు రాయలేదు , సంస్కృత పురాణాలు , రాజులను కీర్తిస్తూ కవిత్వం రాయలేదు. అతి సామాన్య ప్రజానీకానికి సులభమైన తెలుగు చాటు పద్యాలలో తత్వాన్ని –సమాజములో ఉన్న ముఱికిని , తేటతెల్లం చేసిన ప్రజాకవి. సంఘ సంస్కరణ కోసం కాల్పనిక సాహిత్యాన్ని ఎన్నుకోలేదు. ఏ విద్యా గురువు వద్ద సాంప్రదాయ విద్య అభ్యసించలేదు. వేమన ఎంచుకున్న జీవిత సత్యాలు యోగ పరం , జ్ఞానం ,నీతిదాయక పదాలు. వేమన యోగి వేమన కాని కవి వేమన కాదు. వేమన మాట వేదముల మూటగ చెప్పబడింది. సర్వ సుఖాలు అనుభవించి కుటుంబ ఆస్తులను హరింపచేసుకొని ప్రాపంచిక సుఖాలను వదిలి తత్వాన్ని ఫిలాసఫీ అందుకుని " కామి గాక మోక్షగామి కాడని తన మొదటి పద్యం రాసుకున్నాడు. మానవుని హీనస్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేశాడు. దీనికి ఆయనవాడిన ఆయుధం హేతువు లేక తర్క శీలత్వం.

మానవతా ధర్మం

చంపదగినయట్టి శత్రువు తనచేత
చిక్కెనేని కీడు సేయరాదు
పొసగ మేలు చేసి పొమ్మనుటే మేలు
విశ్వదాభిరామ వినుర వేమ

సర్వమానవ సమానత్వం

ఉర్వివారి కెల్ల నొక్క కంచము
బెట్టి పొత్తుగుడిపి పొలము కలయ జేసి
తలను చెయ్యిబెట్టి తగనమ్మజెప్పరా
విశ్వదాభిరామ వినుర వేమ

కులవిచక్షణలోని డొల్లతనం గురించి

మాలవానినంటి మరి నీటమునిగితే
కాటికేగునపుడు కాల్చు మాల
అప్పుడంటినంటు ఇప్పుడెందేగెనో
విశ్వదాభిరామ వినుర వేమ

నైతికత్వం గురించి

ఇంటియాలి విడిచి ఇల జారకాంతల
వెంటదిరుగువాడు వెర్రివాడు
పంటచేను విడిచి పరిగె ఏరినయట్లు
విశ్వదాభిరామ వినుర వేమ

మూఢనమ్మకాల ఖండన

పిండములను జేసి పితరుల
దలపోసి కాకులకును పెట్టుగాడ్దెలార
పియ్యిదినెడుకాకి పితరుడెట్లాయరా
విశ్వదాభిరామ వినుర వేమ

సంఘసంస్కరణ ప్రబోధించే సర్వమానవ సమానత్వం, అస్పృస్యత ఖండన, నైతిక ప్రభోధం, మూఢనమ్మకాల ఖండన, ఆర్థిక భావాలు సూచించే పై పద్యాలను బట్టి వేమనను మానవతావాదిగా చెప్పవచ్చు.

**డా ముచ్చుకోట సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# హిమ దీపం



అప్పుడే విచ్చుకొన్న
ఆకుపచ్చని కుదుళ్లలో
మంచు బిందువుల లయలు,
హంగుల ఆకృతులు ఆవిష్కృతమవుతూ
ఆకాశం అద్భుత వన్నెల్ని చిలకరిస్తోంది
జానపద లయల్లో
ఓలలాడిన పచ్చని మాగాణికి
కొత్త హంగులేవో అబ్బినట్టు
తన్మయత్వపు తుషార సింధువులా
ఆశల మేఘమై తబ్బుబ్బి
విను వీధుల్లో వీర విహారం సాగిస్తోంది
కొన్నాళ్ల ముచ్చటైనా
కొండా, కోనా.., ఊరూ, వాగూ
తుళ్లింతల తూనీగలా
తొలిపొద్దును మోసుకొస్తోంది
చలి గిలిగింతలు ఎన్నున్నా
వెన్నెల వైపు మది పరిగెడుతోంది
మంచు అంటే
నాలుగు చుక్కల
బిందువు కాదు
చెట్టు, చిగురుకూ..
మనిషికీ, మనసుకూ..
నేలకూ, నింగికీ..,
అదొక ఆత్మీయ ఆలింగనం
మంచు బిందువుల సమ్మేళనం
ఉషోదయానికి ముందే
మంచు తెరల రాకతో
ఊరొక్క ఉషస్సుల సంగమం
చెట్టూ, చేల పులకింతల
సంగీతం
చూసి తరించే కళ్లకు
అద్భుతాలను ఆవిష్కరించే
హంగుల హిమదీపం..!

# కులగనన పక్కగా జరగాలి

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య




బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: భారత దేశంలో శుక్రవారం నుండి జరిగే కులగలన సర్వేల వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి సందర్శించి కుల గణన సర్వే చేస్తున్నారని బడుగు బలహీనవర్గాల వారు తమ ఇంట్లో ఎంతమంది జనాభా ఉన్నారని పక్కాగా నమోదు చేయించుకోవాలని అన్నారు, ఈ కులగలనా 2011లో జరిగిందని అప్పటినుండి ఇంతవరకు జరగలేదని ఏ కులం జనాభా ఎంత ఉందో తెలుసుకుని దానికి దాని ప్రకారం రిజర్వేషన్లు పొందే వీలుంటుందని కాబట్టి బడుగు బలహీన వర్గాల వారు తమ కులాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని ఇందులో మత ప్రమేయం ఉండకూడదని కులగణన మాత్రమే చెప్పాలని అన్నారు ఈ కుల గణన వలన రిజర్వేషన్లు పెంపొందినకు దోహదపడ్డాయని తప్పకుండా కడప జిల్లా మరియు బద్వేల్ తాలూకాలోని బడుగు బలహీన వర్గాల వారు తప్పకుండా నమోదు చేయించుకోవాలని అన్నారు కులగనన కొద్దిరోజులు మాత్రమే ఉంటుందని తప్పకుండా ప్రతి ఒక్కరూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అన్నారు ఎందుకంటే ఏ కులం ఎంత జనాభా ఉందో ఈ ఈ కుల గణనం వల్ల తెలిసిపోతుందని వాటిని బట్టి రిజర్వేషన్లు పొందే వీలుంటుందని తప్పకుండా ప్రతి ఒక్కరూ వాలంటరీ ఇంటికి వద్దకు వచ్చినప్పుడు తమ ఇంట్లో జనాభాను నమోదు చేయించుకోవాలని కులాన్ని తప్పకుండా సబ్ కాస్ట్ పొందుపరిచే విధంగా చేయాలని తద్వారా ఏ కులం ఎంత జనాభా ఉందో తెలుస్తుందని తద్వారా రిజర్వేషన్లు ప్రక్రియ చేయుటకు వీలుంటుందని అన్నారు కనుక ప్రతి ఒక్కరు కులంతోపాటు సబ్ కాస్ట్ నమోదు చేయించాలని కోరారు

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని పూలే విగ్రహం దగ్గర రాస్తా రోక

## మా ఉద్యోగం పీకేస్తే రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి ఉద్యోగం పీకేస్తాం...40వ రోజు సమ్మె



జనవరి 20వ తేది శనివారం స్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఓ) కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ ఏ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 40వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా పూలే విగ్రహం దగ్గర మానవహారం నిలబడి రాస్తా రోకో చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు మాట్లాడుతూ అతి తక్కువ వేతనం పొందుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం నిరాకరించడం అమానుషమాని, దశాబ్దాల పాటు పనిచేసిన వారికి గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం లేకపోవడం సిగ్గుచేటని, కోర్కెల పరిష్కారానికై గడచిన 39రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రిలో, ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని,సమ్మెను ఉక్కుపాదంతోఅణిచివేయడానికి ప్రయత్నం చేయటం సబబు కాదని, సమ్మెపై ఏస్మా ప్రయోగించడం దుర్మార్గమని,ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పి వంచిచారని, ఉద్యోగులను తొలగిస్తామని బెదిరించడం సరైంది కాదని,అంగన్వాడీల సమ్మెకు లబ్ధిదారులు, ప్రజలు, సంఘాలు, రాజకీయ పక్షాల మద్దతు ఉందని, సమ్మె భవిష్యత్తులో మరింత ఉదృతం అవుతుందని,అంగన్వాడీల న్యాయమైన కోరికలు అంగీకరించి,నిర్బంధ చర్యలు విడనాడి ముఖ్యమంత్రి గారి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల కార్యదర్శి కదిరయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని డివైఎఫ్ఐ నాయకులు ఎస్కే ఆదిల్ గౌరవాధ్యక్షులు సుభాషిని, నాయకురాలు జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ ,కృష్ణవేణి ,ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం ఎక్కడ?

## అనగదొక్కబడుతున్న దళితుల బ్రతుకుల్లోనా, అంబేద్కర్ విగ్రహంలోనా?

## సంక్షేమమని అనుగ్రహించి, అణగదొక్కడంలో ఆగ్రహిస్తున్నావా?

## ఆంతర్యం ఏమిటి, ముఖ్యమంత్రి గారు.....

## సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేలు సూటి ప్రశ్న



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి, అదే వర్గాల ప్రజలను నిరంతరం దగా చేస్తూ, ఆర్థిక, సామాజిక, రాజకీయ భౌతిక దాడులతో వారి భవిష్యత్తుని కాలరాయడం నిజం కాదా అని సిపిఐ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేల్ జగన్మోహన్ రెడ్డి గారిని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిపిఐ బద్వేల్ రూరల్ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ గారికి పూలమాల వేయడంజరిగింది. ఈ సందర్భంగా ఇమ్మానుయేలు మాట్లాడుతూ. 206 అడుగుల ఎత్తుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ప్రతిష్టించడం మంచిదే, ఇది దళితుల ఆత్మగౌరవాన్ని పెంచడమే, స్వాగతి స్తున్నాం. అయితే ముఖ్యమంత్రి గారిని రాష్ట్ర ప్రభుత్వాన్ని,సూటిగా అడుగుతున్నాం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక న్యాయం ఎక్కడ అని, అనగదొక్కబడుతున్న దళితుల బ్రతుకులలోనా? సంక్షేమమని అనుగ్రహించి, దళితులను అణగదొక్కడంలోనా? వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులు ఇతర పథకాలకు మళ్ళించడం నిజం కాదా! ఎస్సీ ఎస్సీ అసైన్డ్ ల్యాండ్ స్వాధీనం చేసుకోవడం నిజం కాదా! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్పొరేషన్లు పెట్టి పైసా ఇవ్వకపోవడం నిజం కాదా! ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ వేకెన్సీస్ అన్నింటినీ ప్రకటించకపోవడం నిజం కాదా! నూతన పారిశ్రామిక విధానం ద్వారా దళితులకు రుణాలు మంజూరు చేయకపోవడం నిజం కాదా! ప్రజల ఆస్తులకు భద్రత లేని ఏపీ భూహక్కుల చట్టం 27/2023 దళితుల భూములను కబ్జా చేయడానికి కాదా! ఇవన్నీ ఏమీ చేయకుండా దళితులు ఆర్థికంగా ఎదగటానికి వారి అభివృద్ధికి కృషి చేయకుండా,రాష్ట్రంలో దళితులు గిరిజనులు, మైనారిటీలు, మహిళలపై, జర్నలిస్టులపై, పిల్లలపై జరుగుతున్న దాడులను అరా చకాలను హత్యలను అరికట్టలేని రాష్ట్ర ప్రభుత్వం 206 అడుగుల ఎత్తు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి సామాజిక న్యాయం అని చెప్పుకోవడం ప్రచారం చేయడం దళితులను మోసం చేయడం కాదా. దళితుల ఓట్ల కోసం చేసే రాజకీయం కాదా అని ఆయన పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరం తర్వాత విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం విగ్రహం దళితుల ఆత్మగౌరవాన్ని పెంచుతుంది కానీ వారి ఆకలి తీర్చదు దళితుల ఆత్మగౌరవం పెంచడంతోపాటు ఆర్థికంగా ఎదగటానికి అభివృద్ధి కావడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. లేనిపక్షంలో దళితులు అప్డేట్ అయ్యారని వారి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతా రని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు సుబ్బరాయుడు

# జగన్ రెడ్డికి పోయే కాలందగ్గర పడింది

## రాస్తా రోకాలో నాయకులు హెచ్చరిక



ప్రజా పాలన ప్రతినిధి మైదుకూరు: కడప జిల్లా మైదుకూరు మండలంలో రాస్తా రోకోకార్యక్రమానికి మద్దతు పలికిన భవనిర్మాణ కార్మిక సంఘం అనుబంధం40,రోజులుగా అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగ సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో గత మూడు రోజులుగా విజయవాడ ధర్నా చౌక్ నందు15,మంది అంగన్వాడి సంఘాలరాష్ట్ర నాయకులు ఆమరణ నిరాహార దీక్షను చేస్తున్నారు, దీనికి మద్దతుగా నేడు రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అందులో భాగంగా నేడు మైదుకూరు పట్టణంలో అంగన్వాడి నాయకులు రాయల్ సర్కిల్ నందు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా దీక్ష శిభిరంనుండి ర్యాలీగా బయలుదేరి రాయల్ సర్కిల్ చేరుకుని రోడ్డుపైన బైఠాయించారు, ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి జి,శివకుమార్ ఏఐటీయుసీ నాయకులు శ్రీరాములు,శివరాం,సిపిఎం. మండల కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పోయేకాలం దాపురించిందని 40,రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తుందని గత మూడు రోజులుగా రాష్ట్ర నాయకులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ ఉంటే జాలి,దయా లేకుండా కర్కశంగా వ్యవరిస్తుందని వారు దుయ్యబట్టారు, అంగన్వాడీ డిమాండ్ల పట్ల సానుకూలంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం ఏమాత్రం ఆ దిశగా అడుగులు వేయడం లేదని లోలోపల అంగన్వాడీల ఉద్యోగాలకు ఎసరు పెట్టే ప్రయత్నాలు చేస్తుందని అదే జరిగితే రాష్ట్రంఅగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు, 40 రోజులుగా ఆందోళన చేస్తూ ఉన్న ముఖ్యమంత్రి గారు కనీసం ఒక్కమాటైనా మాట్లాడకపోవడం మహిళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని సూచిస్తుందని వారన్నారు, ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి జబ్బలు చరచుకోవటం కాదని అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని సూత్రాల్ని అమలు చేయాలని అలాంటివి చేయకుండా అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించినంత మాత్రాన జగన్ మోహన్ రెడ్డి గొప్పవాడైపోడని మహిళల పట్ల ఏమాత్రం కనికరం లేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని వారు ఆవేదన వెల్లబుచ్చారు. తక్షణమే ముఖ్యమంత్రి గారు అంగన్వాడీలతో చర్చించి వేతనాన్ని పెంచాలని, నిరాహార దీక్షలను విరమింపజేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ సిఐటియు నాయకులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ, యూనియన్ నాయకురాలు చెన్నమ్మ, ధనలక్ష్మి భారతి, లక్ష్మి, రిజ్వాన, రామ తులసి రాధా, వరలక్ష్మి, అనురాధ అన్నపూర్ణ, శివమణి, రమాదేవి పెద్ద సంఖ్యలో అంగన్వాడి మహిళలు పాల్గొన్నారు.

# అంగన్ వాడీలకు మద్దతుగా రాస్తారోకో చేసిన ప్రజాసంఘాలు

## నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

గుడివాడ : గత 40రోజులుగా తమ సమస్యల పరిష్కారించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని వ్యతిరేకిస్తూ గుడివాడలోని పజా సంఘలు ఏఐటియుసి, సిఐటియుల ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం చేశారు. శనివారం స్థానిక గుడివాడ –విజయవాడ వెళ్లే ప్లేఓవర్ బిడ్జి ప్రదాన రాహదారి వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్బంగా ప్రజా సంఘల నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డి, బి.వి శ్రీనివాస్, సిహెచ్ సత్యనారాయణ, పి.లక్షణరావు, రజనీలు మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి వినడాలన్నారు. రాస్తారోకో చేయడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఆందోళన విరమించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ససేమిరా అంటూ వామపక్షాల నేతలు రోడ్డుపై బైటాయించడంతో ఆందోళన కారులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.


























కావలెను

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్
హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# నెగిటివ్ ప్రచారం నమ్ముకున్నటీడీపీ, జనసేన

నెల్లూరు, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక కారణాలున్నాయి. అందులో ఒక కారణం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రూపొందించిన నెగిటివ్ ప్రచారం. ఈ యాడ్స్ ప్రజల్లోకి వేగంగా వెళ్లడమే కాకుండా ఆకట్టుకునేలా ఉండటంతో ప్రజలు పార్టీ వైపు మొగ్గు చూపారన్న ఒక అంచనాలు మాత్రం వినిపించాయి. ఇప్పుడు అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లో అధికార పార్టీ వైసీపీ మీద కూడా తెలుగుదేశం పార్టీ నెగిటివ్ ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు యాడ్స్ రూపొందించే వారికి ఈ పనిని అప్పగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి యాడ్స్ రూపొందించిన వారి చేతనే ఈ ప్రకటనలు తయారు చేయించే పనిలో సైకిల్ పార్టీ ఉంది. షర్మిలను మార్చరన్న గ్యారంటీ ఉందా? ప్రజలను ఆకట్టుకోవాలంటే... తెలంగాణ ఎన్నికల్లో "పదేళ్ల అహకారం పోవాలి.. పదేళ్ల విధ్వంసం పోవాలి'','' మార్పు రావాలి – కాంగ్రెస్ కావాలి" అన్న నినాదాలు కూడా ప్రజల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. కారు పంక్చర్ అయినట్లు చూపించిన యాడ్స్ కాంగ్రెస్ ను ప్రజలకు మరింత చేరువ చేశాయని టీడీపీ అధినేత చంద్రబాబు సయితం విశ్వసిస్తున్నారు. ఐదేళ్ల విధ్వంసం అంటూ యాడ్స్ రూపొందించాలని ఇప్పటికే కొన్ని కంపెనీలకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. అలాగే ఫ్యాన్ రెక్కలు విరిగినట్లు కూడా ఈ యాడ్స్ ద్వారా చూపించి ప్రజలకు పార్టీని చేరువ చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. పాజిటివ్ యాడ్స్ కంటే ప్రజలను నెగిటివ్ యాడ్స్ నే ఎక్కవగా ఆకట్టుకుంటాయన్న విషయం తెలంగాణ ఎన్నికల్లో స్పష్టం కావడంతో టీడీపీ కూడా అదే బాటలో పయనిస్తుంది. నెగిటివ్ యాడ్స్ మాత్రమే కాకుండా టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ తో పాటు అనేక రకాలుగా ఇచ్చిన హామీలతో కూడా యాడ్స్ ను రూపొందించాలని నిర్ణయించారు. పాజిటివ్ వే లో వెళ్లేకంటే నెగిటివ్ తోనే వెళ్లడం మంచిదని టీడీపీ యూత్ వింగ్ కూడా సూచించడంతో ఆ దిశగా యాడ్స్ రూపొందిస్తున్నారని తెలిసింది. ఎటూ అధికార పార్టీ తాము అమలు చేసిన సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని, వాటిని ఎండగడుతూ వ్యతిరేకంగా ప్రకటనలు రూపొందిస్తే అవి ఎక్కువ ఆకట్టుకుంటాయని సీనియర్ నేతలు కూడా భావిస్తున్నారు. అమరావతి ఈ ఐదేళ్లలో ఎలా నాశనం అయిందో కూడా ఈ యాడ్స్ ద్వారా తెలియజేయాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కిన దానిని కూడా ప్రస్తావించనున్నారు. దుబాయ్ నుంచి ఏపీకి వచ్చిన మహిళ ఆటోలో ఇంటికి వచ్చి రహదారులు బాగాలేక నడుములు పోయినట్లు నటించిన యాడ్ ఒకటి వైరల్ అవుతుంది. ఇప్పటికే యాడ్స్ కు సంబంధించి షూటింగ్ ప్రారంభమయినట్లు ఒక సీనియర్ నేత తెలుగు పోస్ట్ కు తెలిపారు అయితే ఇప్పటికిప్పుడు కాకుండా ఎన్నికల సమయంలో నెగిటివ్ యాడ్స్ ప్లే అయ్యేలా చూడాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినా, కోర్టును ఆశ్రయించినా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందుకనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే నెగిటివ్ యాడ్స్ ను ఎక్కువగా ప్లే చేయాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఈ యాడ్స్ రూపకల్పనలో ఒక ముఖ్య పాత్రికేయుడు కూడా సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో హైదరాబాద్ లోని ఒక కంపెనీలో ఈ ప్రకటనలు తయారవుతున్నాయి. నోటిఫికేషన్ తర్వాత ఈ యాడ్స్ టీవీల్లో కనిపించేలా తెలుగు దేశం పార్టీ అధినేత ప్లాన్ చేశారు. మొత్తం మీద తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించిన తరహాలోనే ఏపీ లోనూ టీడీపీ వ్యవహరించాలని డిసైడ్ అయింది. ఇప్పటికే కొన్ని యాడ్స్ సోషల్ మీడియాలో దర్శన మిస్తుండటం విశేషం.

# జై భారత్ లక్ష్యాలు సాధ్యమేనా

విశాఖపట్టణం, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి : ఇప్పుడు రాజకీయ పార్టీలన్నీ ఉచిత పథకాల మీద ఆధారపడుతున్నాయి. ప్రజలు ఓట్లు వేయాలంటే రకరకాల స్కీముల్ని పెట్టాలనుకుంటున్నారు. కానీ ఈ రాజకీయ పార్టీలన్నింటికీ భిన్నంగా మేనిఫెస్టో రెడీ చేసుకుంటోంది జై భారత్ నేషనల్ పార్టీ. మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ పెట్టిన కొత్త పార్టీ అది. దేహి అని ప్రభుత్వం వైపు చూడకుండా, స్వావలంబన సాధించే స్థాయికి ప్రజల ప్రమాణాలను పెంచడమే జైభారత్ నేషనల్ పార్టీ లక్ష్యమని పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. అవసరమైతే ప్రభుత్వానికే ప్రజలు సాయం అందించేలా, కులమతాలకు అతీతంగా, ప్రజా ప్రగతిని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాది, బహుజన సమాజ్ పార్టీ నాయకుడు లంకా కరుణాకర్ దాస్ జైభారత్ నేషనల్ పార్టీలో జేడీ లక్ష్మీనారాయణ సమక్షంలో చేరారు. ఆయనతోపాటు పలువురు దళిత, క్రిస్టియన్ నాయకులు పెద్ద ఎత్తున జైభారత్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయవాడలోని కేసీ ఫంక్షన్ హాలులో జరిగిన సభలో జేడీ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను, బడుగుబలహీన వర్గాలను పైకి తేవడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. అందుకే, డాక్టర్ లంకా కరుణాకర్ దాస్ కు జైభారత్ నేషనల్ పార్టీలో ఉపాధ్యక్ష పదవి ఇచ్చి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారుభయపడకు.. నిన్ను పేరు పెట్టి పిలిస్తున్నా... అంటూ, బైబిల్ వాక్యాన్ని ఉటంకించిన జేడీ లక్ష్మీనారాయణ అవినీతి, విధ్వంసం, డ్రగ్స్, రౌడీయిజం లేని ఆంధ్రపదేశ్ కావాలన్నారు. తనకు పలు రాజకీయ పార్టీల నుంచి ఆహ్వానాలు, ఒత్తిడులు ఉన్నా నిజాయితీ కలిగిన జేడీ లక్ష్మీనారాయణ సారధ్యం వహిస్తున్న జైభారత్ నేషనల్ పార్టీలో తాను చేరారని డాక్టర్ లంకా కరుణాకర్ చెప్పారు. ఆర్థిక బానిసత్వం నుంచి విముక్తి కోసం ప్రజలంతా జై భారత్ పార్టీని బలపరచాలని లంకా కరుణాకర్ పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా తన క్రిస్టియన్ సంస్థ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన తాము, రాష్ట్రంలోని 676 మండలాల్లో ఉపాధి కల్పన, మహిళల ఉన్నతి కార్యక్రమాలను చేపడతామన్నారు.

# టీడీపీ గూటికి పార్థసారధి

విజయవాడ, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి : కృష్ణా జిల్లాలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా అధికార వైసీపీలో నేతలు పక్క చూపులు చూస్తున్నారు. టిక్కెట్లు దక్కని వారు పక్క పార్టీలోకి వెళ్లాలని డిసైడ్ అవుతున్నారు. ఇప్పటికే పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి టిడిపిలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 21న చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. అయితే ఆయన ఒక్కరే వస్తారా? లేకుంటే ఒకరిద్దరు ఎమ్మెల్యేలను తన వెంట తెస్తారా? అన్న చర్చ బలంగా జరుగుతోంది.కొలుసు పార్థసారథి సీనియర్ నేత. రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మంత్రిగా వ్యవహరించారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆయన స్వతంత్రంగా వ్యవహరిస్తారు అన్న పేరు ఉంది. అందుకే పార్థసారథిని క్యాబినెట్ లోకి తీసుకోలేదు. అప్పటినుంచి ఆయన అసంతృప్తి గానే ఉన్నా.. పార్టీలో సర్దుకొని ముందుకు సాగారు. కానీ ఇప్పుడు టిక్కెట్ నిరాకరించడంతో మనస్తాపానికి గురయ్యారు. ఆయన స్థానంలో మంత్రి జోగి రమేష్ కు బాధ్యతలు అప్పగించడానికి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే టిడిపిలో చేరి జగన్ అహంకారానికి గట్టి దెబ్బ కొట్టాలని భావిస్తున్నారు. తాను ఒక్కడినే కాకుండా.. వీలైనంత ఎక్కువమందిని టిడిపిలోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఆదిశగా ప్రయత్నాలు చేస్తున్నారుఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పులుసు పార్థసారధిని కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. వైసిపి ఆవిర్భావం నుంచి కృష్ణమూర్తి పని చేస్తున్నారు. ఆయనకు సరైన గుర్తింపు లభించలేదు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. కానీ అది అమలు చేయలేకపోయారు. టీటీడీ చైర్మన్ గా కూడా కృష్ణమూర్తి పేరు వినిపించింది. అటు రాజ్యసభ సీటు కూడా కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ ఎమ్మెల్సీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కృష్ణమూర్తి మాత్రం తనకు గురజాల టిక్కెట్ ఇవ్వాలని కోరుతున్నారు. కానీ జగన్ నుంచి సానుకూల స్పందన రాలేదు. అటు టిడిపిలో చేరాలని నిర్ణయించుకున్న కొలుసు పార్థసారధిని కృష్ణమూర్తి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. టికెట్ ఇవ్వకుంటే మాత్రం పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు జంగా కృష్ణమూర్తి సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా సైతం వీరిని కలవడం విశేషం. ఈయన కూడా వైసీపీలో టికెట్ దక్కలేదు. అయితే ఈ పరిణామాలు చూస్తుంటే పార్థసారథి పెద్ద నెట్వర్క్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. వైసీపీలోని అసంతృప్తవాదులను టిడిపిలోకి తీసుకెళ్లేందుకు పెద్ద ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## జైల్లో మగ్గుతున్న (కోడి కత్తి) శ్రీనివాస్ రావు ని తక్షణమే విడుదల చేయాలి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : శ్రీరామ పంక్షన్ హాలులో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కోడి కత్తి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు సందర్శించి మద్దతు తెలిపారు .జైల్లో మగ్గుతున్న శ్రీనివాసరావుని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చే శారు.శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలియ జేసారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఐదు సంవత్సరాల పైగా జైలులో మగ్గుతున్న శ్రీనివాస్ రావు ని విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోర్టుకు వచ్చి జగన్ చెప్పాలి సాక్ష్యం అని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో కోడి కత్తి శ్రీనివాస్ కు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు.

## మండల స్థాయిలో "ఆడుదాం ఆంధ్రా" పోటీలు



నూజివీడు, ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు మండల పరిధిలో జరుగుతున్న "ఆడుదాం ఆంధ్రా" ఆటల పోటీల్లో భాగంగా శుక్రవారం పురుషులకు మహిళలకు వివిధ రకాల ఆటల. పోటీలను నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో తుక్కులూరు, గొల్లపల్లి మధ్య జరిగిన మ్యాచ్ లో గొల్లపల్లి విజయం సాధించగా, సుంకొల్లు, పోతురెడ్డిపల్లి మధ్య జరిగిన మ్యాచ్లో సుంకొల్లు విజయం సాధించింది. అలాగే ఎంప్లాయిస్ కాలనీ–1, గాంధీనగర్ మధ్య జరిగిన మ్యాచ్లో గాంధీనగర్ విజయం సాధించగా, పల్లెర్లమూడి, ముక్కొల్లుపాడు మధ్య జరిగిన మ్యాచ్ లో ముక్కోల్లుపాడు విజయం సాధించినది. అలాగే మహిళల షటిల్ భాగంలో పాతపేట–1, అమ్మవారితోట మధ్య జరిగిన మ్యాచ్ లో పాతపేట–1 విజయం సాధించినది. పురుషుల వాలీబాల్ లో జంగంగూడెం, నెహ్రూపేట మధ్య జరిగిన మ్యాచ్ లో నెహ్రూపేట విజయం సాధించినది. అలాగే సుంకొల్లు, యనమందల మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ లో యనమందల విజయం సాధించగా, వెంకటాయపాలెం, హనుమంతల గూడెం మధ్య జరిగిన మ్యాచ్ లో వెంకటాయపాలెం విజయం సాధించినది. అన్నవరం, గాంధీనగర్ మధ్యజరిగిన మ్యాచ్ లో గాంధీనగర్ టీం గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, నాగేశ్వరరావు, అన్నామణి, రాణి, రాజేంద్రప్రసాద్, రాజ్ కుమార్, ఆదర్శ్, పుల్లారావు, లక్ష్మి, సరళ, స్వప్న, దేవరాజ్, నాని, రాజు, వరుణ్ జాన్ బాబు, జయకుమార్, శివ, నాగరాజు, అనిష్, జమలయ్య, తదితరులు పాల్గొన్నారు.


# పాత నేతలకు ప్యాకప్....



తిరుపతి, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఈసారి గెలుపు అత్యంత అవసరం. ఇప్పుడు గెలవకపోతే ఇక పార్టీ మనుగడ కూడా కష్టమే. ఈ పరిస్థితుల్లో ఫార్టీ ఇయర్స్ ఇండస్ట్రీస్ ఈసారి ఎన్నికల్లో కొన్ని కఠిన నిర్ణయాలనే తీసుకుంటారని చెబుతున్నారు. గెలుపు ఆధారంగానే టిక్కెట్లు ఉంటాయని చెబుతున్నారు. ఫ్యామిలీ ప్యాకేజీలు, సీనియారిటీ, లాయల్టీని పక్కన బెట్టి రియాలిటీ వైపు మొగ్గు చూపుతారంటున్నారు. అందుకోసం సీనియర్ నేతలను కూడా ఈసారి పక్కన పెట్టే అవకాశాలున్నాయి. అందుకోసమే ఆయన అనేక రకాలుగా కసరత్తులు చేస్తున్నారు. సర్వేలతో మాత్రమే కాకుండా లోకల్ క్యాడర్ నుంచి ఫీడ్ బ్యాక్ కూడా చంద్రబాబు తీసుకుంటున్నారు.అందుకే ఈసారి గతంలో మంత్రులుగా పనిచేసిన వాళ్లని.. పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకున్నారని.... జెండా కోసం ఎక్కువ ఖర్చు చేశారని.. ఇవన్నీ ట్రాష్ అని చంద్రబాబు డిసైడ్ అయినట్లుంది. అందుకే ఇప్పటి వరకూ ఎవరికీ చంద్రబాబు ఎలాంటి హామీ ఇవ్వలేదు. చివరి నిమిషంలో ఎన్ఆర్ఐలతో పాటు యువకులను పెద్ద సంఖ్యలో బరిలోకి దించుతారన్న సమాచారంతో ఇప్పుడు సీనియర్ నేతలలో టెన్షన్ మొదలయింది. చింతమనేని ప్రభాకర్ వంటి నేతలపైనా అసమ్మతి తీవ్ర స్థాయిలో సొంత పార్టీ క్యాడర్ నుంచి వ్యక్తం అవుతుండటంతో కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన నిర్ణయించుకున్నారని తెలిసింది.వైసీపీ అధినేత జగన్ ముందుగానే అభ్యర్థుల జాబితాను ప్రకటించుకుంటూ వెళుతున్నారు. అది ఒకరకంగా తనకు మంచిదేనని చంద్రబాబు భావిస్తున్నారు. ప్రధానమైన వైసీపీ తన అభ్యర్థులను ప్రకటించిన తర్వాత టీడీపీలో టిక్కెట్ దక్కకపోయినా వారు పార్టీలో ఉండాల్సిన పరిస్థితి వస్తుంది. వైసీపీలోకి వెళ్లినా అక్కడ పెద్దగా హామీ లభించదు. అందుకే కొంత నిదానంగానైనా అభ్యర్థులను ప్రకటించడం మంచిదని చంద్ర బాబు మనసులో ఉంది. అందుకే ఇప్పటి వరకూ ఆ తేనెతుట్టను కదలించలేదు. కానీ కొన్ని శాసనసభ నియోజకవర్గాల్లో మాత్రం ఆయన ముందుగానే ఒక స్పష్టత వచ్చినట్లు సమాచారం. అక్కడ అభ్యర్థులకు సిద్ధంగా ఉండాలని కూడా సందేశం పంపుతున్నట్లు తెలిసింది సీనియర్లను పక్కన పెట్టి వారిలో కొందరిని పార్టీ సేవలకు ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. అలాగే కొందరికి మాత్రం తాము అధికారంలోకి వస్తే శాసనమండలి లేదా రాజ్యసభ పదవి ఇస్తామన్న హామీ ఇవ్వనున్నారు. చంద్రబాబు కూడా జగన్ లాగే ఉండేవాళ్లు ఉంటారు.. వెళ్లే వాళ్లు వెళతారు అని డిసైడ్ అయి పోతున్నారు. పాత వాళ్లకు సీట్లు ఇచ్చినంత మాత్రాన గెలుస్తారన్న గ్యారంటీ లేనప్పుడు కొత్తవారిని తెచ్చి ప్రయోగం చేయడమే మంచిదన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చారు. అందుకే జగన్ తరహాలోనే చంద్రబాబు కూడా ఎక్కువ మంది పాత, సీనియర్ నేతలను పక్కన పెట్టే అవకాశాలున్నాయి. మరి జాబితా విడుదలయిన తర్వాత కానీ తెలుగు తమ్ముళ్లకు అసలు సంగతి తెలియదు. అప్పటి వరకూ అంతే.

# రాజు గారు రిటైర్మెంటేనా..?

విజయనగరం, జనవరి 20, ప్రజాపాలన ప్రతినిధి : అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్. చంద్రబాబు నాయుడు తర్వాత పార్టీలో అత్యంత సీనియర్ అయిన అశోక్ గజపతి రాజు గత కొంతకాలంగా మౌనంగా ఉంటున్నారు. ఆయన పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు పేరు కొద్దికాలం నుంచి వినపడటం లేదు. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అప్పుడప్పుడు విజయనగరానికి వచ్చినా పెద్దగా పట్టించుకోవడం లేదు. రాజకీయాలను కూడా పట్టించుకోకుండా ఉన్నారు. ఈసారి అశోక్ గజపతి రాజు పోటీ చేస్తారా? లేదా? అన్నది సందేహంగా మారింది.అసలు కారణమిదేనంటున్న పార్టీ నేతలు కనిపించడం.. వినిపించడం లేదే... అశోక్ గజపతి రాజును పార్టీ కూడా పట్టించుకోకపోవడం ఇక్కడ విశేషం. మీటింగ్ లలో కనిపించడం లేదు. ఆయన పేరు కూడా



ఎక్కడా నేతల నోటి నుంచి ప్రస్తావనకు రావడం లేదు. రాజుగారి శకం రాజకీయంగా ముగిసి నట్లేనన్న కామెంట్స్ ఆ పార్టీలో వినపడుతున్నాయి. గత ఎన్నికలలో ఓటమి తర్వాత అశోక్ గజపతి రాజులో కొంత నైరాశ్యం అలుముకుంది. దీంతో పాటు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ట్రస్ట్ విషయంలోనూ జోక్యం చేసుకుంది. న్యాయ స్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది. పార్టీ కొంత మేర అండగా ఉన్నప్పటికీ ఆ తర్వాత పెద్దగా టీడీపీ కూడా పట్టించుకోవడం లేదన్నది ఆయన మనసులో బలంగా నాటుకు పోయింది. మరోవైపు పార్టీలో కొత్త రక్తం వస్తుంది. పాత వాళ్లను సాగనంపే ప్రక్రియ మొదలయినట్లేనని అశోక్ గజపతి రాజు గ్రహించినట్లున్నారు. ముఖ్యంగా లోకేష్ వంటి యువనేతలు పార్టీపై పెత్తనం చేస్తున్న సమయంలో తమ మాట చెల్లుబాటు కాదని భావించిన అశోక్ గజపతి రాజు సైడ్ అయిపోయారని అంటున్నారు. గత ఎన్నికల్లో విజయనగరం శాసనసభ నుంచి తన కుమార్తెను, విజయనగరం లోక్‌సభ నుంచి తాను బరిలోకి దిగి ఓటమి పాలయిన తర్వాత కొంత కాలంపాటు యాక్టివ్ గానే ఉన్న పెద్దాయన ఆ తర్వాత పెద్దగా కనిపించడం మానేశారు. రాజకీయాల్లోకి ఇంకా కొనసాగి తనతో పాటు తన కుటుంబానికున్న గౌరవ ప్రతిష్టలను దెబ్బతీయడం ఎందుకని ఆయన ప్రశ్నించుకున్నట్లుంది. ఇప్పటి రాజకీయాలను తాను చేయలేరు. ఆయనలో ఉన్న నిజాయితీ ఆవైపుగా నడవనివ్వదు. డబ్బులు మాత్రమే కాదు.. అబద్ధాలు చెప్పి గెలవగలగాలి.

